జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 10 : ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి పిలుపునిచ్చారు. శనివారం రాంజీగోండ్ నగర్ భవనంలో సభకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన ఆదిలాబాద్‌లోని కుమ్రం భీం భవనంలో జరిగే 7వ ప్రగతిశీల మహిళా సంఘం మహాసభకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పెర్క గంగమ్మ, లక్ష్మి, రాధ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఎదులాపురం, ఆగస్టు 10 : ఆదిలాబాద్‌రూరల్ మండలం అంకోలి గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు మెస్రం భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్టీఐపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాకర్ హాజరై మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా సహ చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సహ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, ఆర్టీఐ కార్యకర్త భూమన్న పాల్గొన్నారు.

కరాటే పోటీలో యువకుడి ప్రతిభ

గోల్డ్ మెడల్ అందుకుంటున్న కౌశిక్

బోథ్, ఆగస్టు 10 : గుర్రాలతండా గ్రామానికి చెందిన కౌశిక్ కరాట్ పోటీలో బంగారు పతకం గెలుంచుకున్నాడు. శుక్రవారం శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలో ప్రతిభ కనబర్చాడు. విద్యార్థి ప్రతిభ పట్ల గ్రామస్తులుతో పాటు మండల వాసులు, కుటుంబీకులు అభినందించారు.

పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం

ఖానాపూర్, ఆగస్టు 10 : ఖానాపూర్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల హాజరుపట్టికను పరిశీలించారు. అనంతరం పలు వార్డుల్లో చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ప్రతి కార్మికుడు తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది శంకర్ ఉన్నారు.

జరిమానా చెల్లించి పశువులు తీసుకెళ్లాలి

ఖానాపూర్, ఆగస్టు 10 : ఖానాపూర్‌లోని పశువుల యాజమానులు ఒక్కో పశువుకు రూ.1000 జరిమానా చెల్లించి తీసుకోకపోతే వాటిని గోశాలకు తరలిస్తామని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం హెచ్చరించారు. శనివారం ఖానాపూర్‌లోని ప్రధాన రహదారిపై తిరుగుతున్న పశువులను కార్మికులు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి తరలించారు. వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆదివారం ఉదయం 11 గంటలలోపు పశువులను తీసుకెళ్లాలని సూచించారు.

సమస్యలు పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ పోరాటాలు

ఎదులాపురం, ఆగస్టు 10 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ అలుపెరగని పోరాటాలు చేస్తోందని, వారి హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తోందని సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ అన్నారు. ఆదిలాబాద్‌లోని సంఘం భవనం వద్ద యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, స్వర్ణోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 31 వరకు వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణ్‌రావ్, సూర్యకుమార్, కోశాధికారి కిష్టన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నిపాని మహిళలు

భీంపూర్, ఆగస్టు 10 : భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన దళిత కుటుంబాల మహిళలు శనివారం నేరడిగొండలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పేదలమైన తమకు జీవనోపాదుల కోసం ప్రభుత్వ పథకాలు మంజూరు చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయం ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ యువ నాయకులు మల్లెల స్వామి, ఉల్లాస్ ఉన్నారు.

హెవీ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ

ఎదులాపురం, ఆగస్టు 10 : ఆర్టీసీ ఆదిలాబాద్ డిపోలో హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్స్ ట్రైనింగ్ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త బ్యాచ్ ప్రారంభమవుతుందని డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు హెవీ మోటార్ డ్రైవింగ్ నేర్చుకోవడానికి ఆదిలాబాద్ డిపో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ట్రైనింగ్ ఫీజు రూ.15,600 ఉంటుందని, అభ్యర్థులు తప్పనిసరిగా లైట్ మోటర్ డ్రైవింగ్ లైసెన్స్, బ్యాచ్ నంబర్ కలిగి ఉండాలని సూచించారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ఇంద్రవెల్లి, ఆగస్టు 10: మండల కేంద్రంలో పేదలైన కుటుంబాలను గుర్తించి నిత్యావసర సరుకులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎంపీ మసుద్ పంపిణీ చేశారు. శనివారం అంతేకాకుండా ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, ఎంవీ జునైద్ పాల్గొన్నారు.

అన్నాబావు సాఠే జయంతి

కుంటాల, ఆగస్టు 10: లింబా (కే) గ్రామంలో శనివారం అన్నాబావు సాఠే జయంతి నిర్వహించారు. మాదిగ ఉపకులాల విభజనకు మార్గం సుగమం కావడంతో ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ సర్పంచ్ ఆనంద్ రావు పటేల్, సత్యం గిరీశ్, సొసైటీ డైరెక్టర్ గజ్జారాం, ముత్యం రెడ్డి, భాస్కర్, శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కాగితాలకే పరిమితం

తహసీల్ కార్యాలయంపై పెరుగుతున్న పిచ్చి మొక్కలు

మండల విద్యా వనరుల కేంద్రం మరుగుదొడ్ల ఆవరణలో చెత్తాచెదారం, గాలికి విరిగిపడిన చెట్టు

తాంసి, ఆగస్టు 10 : తాంసిలోని తహసీల్, మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కాగితాలకే పరిమితమైంది. తహసీల్ కార్యాలయంపైన పిచ్చి మొక్కలు పెరగగా, మండల వనరుల కేంద్రానికి అనుకొని ఉన్న మరుగుదొడ్లు తలుపులు లేకుండా చెత్తాచెదారంతో నిండి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టిన మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు కాలేదు.

సర్టిఫికెట్ల పంపిణీ

ఎదులాపురం, ఆగస్టు 10: ఆదిలాబాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న పేదలకు శనివారం ట్రస్ట్ చైర్మన్ యూనిస్ అక్బానీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ కంప్యూటర్, టాలీ, టైలరింగ్, జర్దోజీ వర్క్‌లో మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వీరు స్వయం ఉపాధితో పాటు ఉద్యోగాలు చేయడానికి ఈ సర్టిఫికెట్లు ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు యాకుబ్‌ఖాన్, ఖదీర్, పప్పూ సేట్, శ్యామో, మూజాహిద్, ఖదీర్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న యూనిస్ అక్బానీ

మాజీమంత్రికి పరామర్శ

బోథ్: జోగు రామన్నతో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

జైనథ్/ఎదులాపురం/బోథ్/నిర్మల్‌చైన్‌గేట్, ఆగస్టు 10: మాజీ మంత్రి జోగు రామన్న అన్న జోగు పోతారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, నిర్మల్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము బాధిత కుటుంబాన్ని శనివారం జైనథ్ మండలం దీపాయిగూడలోని వారి నివాసంలో పరామర్శించారు. ముందుగా పోతారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాజీమంత్రితో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ మావల మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, భీం రెడ్డి, రంజిత్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలబాయి, నాయకురాలు సోంబాయి, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, ప్రశాంత్, ఎర్రన్న, సదానందం, సీనియర్ నాయకులు డా.సుభాష్‌రావు ఉన్నారు.

సినిమా తీయడం సంతోషంగా ఉంది

డైరెక్టర్‌ను సన్మానిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

ఎదులాపురం, ఆగస్టు 10 : ఇటీవల విడుదలైన అలనాటి రామచంద్రుడు చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని, థియేటర్లలో విజయంతంగా ప్రదర్శన కొనసాగుతోందని డైరెక్టర్ ఆకాశ్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్రం విజయవంతంగా ప్రదర్శితం అవుతుండడం పట్ల దర్శకుడి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో అనేక మంది కళాకారులు ఉన్నారని, సరైన అవకాశాలు దక్కక వెలుగులోకి రావడం లేదన్నారు. కళాకారులను గుర్తించి ప్రోత్సాహం అందిస్తే తప్పకుండా రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అటువంటి కళాకారులకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో తన నుంచి మరిన్ని మంచి సినిమాలు వస్తాయన్నారు. సినిమా తీయడం ఆదిలాబాద్ బిడ్డగా తనకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

సినీ డైరెక్టర్‌కు సన్మానం

అలనాటి రామచంద్రుడు మూవీ డైరెక్టర్ ఆకాశ్ రెడ్డిని రెడ్డి సంఘం తరపున ఆదిలాబాద్‌లోని సంఘం కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య రైతు బిడ్డగా ఎంతో కష్టపడి ఎదిగి రెండు షార్ట్ ఫిలిమ్స్ తీసి ఏకంగా టాలీవుడ్ డైరెక్టర్‌గా ఎదగడం కులస్తులకే కాకుండా మన జిల్లాకే గర్వకారణం అని అన్నారు. ఆకాశ్ రెడ్డి మరిన్ని మంచి సినిమాలు తీసి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు నల్ల నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్టీ కిష్టారెడ్డి, సెక్రటరీ గోపిడి రాంరెడ్డి, సుహాసిని రెడ్డి, శ్రీదేవి, రకుల్ రెడ్డి, నవీన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సావిన్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన సైనికుడికి ఘన స్వాగతం

స్వాగతం పలుకుతున్న సమతా సైనిక్ దళ్ సభ్యులు

ఎదులాపురం, ఆగస్టు 10 : దేశరక్షణ కోసం 24 సంవత్సరాలు సేవలందించి నాసిక్ బెటాలియన్ సైనికుడిగా విధులు నిర్వహించిన ఇంద్రవెల్లి మండలం సట్వాజీ గూడకు చెందిన కాంబ్లే బాలాజీ ఉద్యోగ విరమణ పొంది ఆదిలాబాద్ జిల్లాకు రైలు ద్వారా చేరుకున్న సందర్భంలో కుటుంబ సభ్యులు, సమతా సైనిక్ దళ్ సభ్యులు శనివారం ఘన స్వాగతం పలికారు. కాంబ్లే బాలాజీకి పూల మాలలు వేసి భారత్ మాతకి జై.. భారత్ మాతాకి జై అంటు నినాదాలు చేశారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ కేంద్ర సభ్యుడు రవిచంద్ర జబాడే, తెలంగాణ కన్వీనర్లు హర్షవర్ధన్ వాగ్మారే, శుభం కాంబ్లే, ఆదిలాబాద్ జిల్లా ఆర్గనైజర్ మార్షల్ రమాకాంత్ కాంబ్లే , ఆదిలాబాద్ సిటీ ఆర్గనైజర్ మార్షల్ జైపాల్ భలేరావ్, గంగా మోరేకర్, కిషోరేజీ నందనవారే పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ కుటుంబ సభ్యులు



కలెక్టర్ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

జైనథ్, ఆగస్టు 10 : జైనథ్‌లోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను లక్ష్మీనారాయణ స్వామి మెమోంటో, శాలువాలతో గ్రామస్తులు అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, గ్రామ పెద్దలు రుకేశ్ రెడ్డి, అశోక్ రెడ్డి, లస్మన్న, ఎండోమెంట్ అధికారి సాయికిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్

ఎదులాపురం, ఆగస్టు 10 : విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థలో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పలు వసతిగృహాల్లో విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నా వైద్య శిబిరాలు నిర్వహించడం లేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు.

కుంటాల ఎస్ఐ బదిలీ

కుంటాల, ఆగస్టు 10 : కుంటాల ఎస్ఐ వీ రజనికాంత్ నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ ఎస్‌హెచ్ఓగా బదిలీ అయినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. అక్కడి ఎస్‌హెచ్‌వో సీహెచ్ భాస్కరాచారి కుంటాలకు బదిలీ అయినట్లు సమాచారం.

వినిశ్ పొగట్‌కు న్యాయం చేయాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 10 : ప్యారిస్ ఒలింపిక్‌లో వినిశ్ పొగట్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని త్రైకాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ద్యావత్ సోమేశ్, జాతీయ క్రీడాకారుడు అక్షయ్ అన్నారు. శనివారం నిర్మల్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే కష్టపడ్డ క్రీడాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహించాలన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ముథోల్, ఆగస్టు 10 : ఆర్ఎంపీ, పీఎంపీలు నిబంధనలు అతిక్రమిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లేశ్ అన్నారు. శనివారం ముథోల్‌లోని సర్కిల్ పోలీసు కార్యాలయంలో ఆర్ఎంపీ, పీఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి వైద్యం చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో బోర్డులు పెడుతూ ఎటువంటి అర్హత లేకుండా వైద్యం నిర్వహించకూడదని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ సాయికిరణ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాసులు అందజేత

ఖానాపూర్, ఆగస్టు 10: నిర్మల్ బస్‌డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఖానాపూర్ బస్టాండులో 50 శాతం రాయితీ బస్‌పాసులను 30 మంది దివ్యాంగులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది టీవీ రమణ, పీఎన్ చారి, కంట్రోలర్ మోహినుద్దీన్, దివ్యాంగుల సంఘం జిల్లా, మండలాధ్యక్షులు ఇసాక్ అలీ, రహీం పాల్గొన్నారు.

అతి తక్కువ ధరలకే ఆర్టీసీ బస్సు

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 10: అతి తక్కువ ధరలకే ఆర్టీసీ పెళ్లి బస్సులు నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. శ్రావణమాసం, పెళ్లి ముహూర్తాల నేపథ్యంలో ఆర్టీసీ బస్సును బుక్ చేసుకున్న వారికి అతి తక్కువ ధరకే బస్సులు అద్దెకు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి సెప్టెంబర్ 3 వరకు బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. వివరాలకు 9492767879, 7382842582 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రామాలయ అభివృద్ధికి విరాళం

నర్సాపూర్ (జీ), ఆగస్టు 10 : నర్సాపూర్ (జీ) లోని రామాలయ వంటగది నిర్మాణం కోసం భైంసా మండలం బోర్గం గ్రామానికి చెందిన ప్రజ్యోత్ కుమార్ (పీజీ హెచ్ఎం) రూ 50వేలు విరాళం శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, గంగారెడ్డి, నారాయణ సుధాకర్, భూమేశ్, గంగాధర్, నరహరి పాల్గొన్నారు.

వన్ టౌన్ సీఐకి సన్మానం

ఎదులాపురం, ఆగస్టు 10 : ఆదిలాబాద్ వన్ టౌన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సీఐ సునీల్ కుమార్‌ను యువజన కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శాలువాతో సన్మానించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాకేశ్, నాయకులు రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

ఏజీపీకి సన్మానం

బోథ్, ఆగస్టు 10: బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితులైన పంద్రం శంకర్‌ను శనివారం బీజేపీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ బోరే రవీందర్, సుభాష్ సూర్య, వెంకటేశ్, కదం ప్రశాంత్, జుగదిరావ్, విజయ్ దాసు, రాజేందర్, బీజేపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు హరీశ్ పాల్గొన్నారు.

ఘనంగా శివశంకర్ జయంతి

నిర్మల్ చైన్‌గేట్: నివాళులర్పిస్తున్న మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 10: భారత సామాజిక న్యాయశిఖరం జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి వేడుకలను శనివారం నిర్మల్‌లో మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అర్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి బోనగిరి సుజయ్‌కుమార్, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లింగన్న పాల్గొన్నారు.



ముథోల్: నివాళులర్పిస్తున్న నాయకులు

ముథోల్, ఆగస్టు 10: ముథోల్‌లో పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రోల్ల రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, గ్రామాభివృద్ధి కమిటీ సంఘం అధ్యక్షుడు నారాయణ, కోశాధికారి మైత్రి సాయినాథ్, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ వార్డు సభ్యులు నగేశ్, నాయకులు పాల్గొన్నారు.

భైంసా: నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు

భైంసా, ఆగస్టు 10: భైంసాలోని బృందావన్ గార్డెన్‌లో బీసీ ప్రజా సంఘాల నాయకులు జస్టిస్ పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ పోశెట్టి, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లేశ్, మారుతి పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీలు ప్రారంభం

ఎదులాపురం, ఆగస్టు 10 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో బాక్సింగ్ రింగులో శనివారం సాయంత్రం ఉమ్మడి జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఆదిలాబాద్ సరిహద్దున నిజామాబాద్ జిల్లా నుంచి నిఖిత్ ఝరీన్, మహ్మద్ హుస్సాముద్దీన్ బాక్సింగ్ ఆటలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వారిని ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ బాక్సింగ్ సమాఖ్య బాధ్యులు బాల్ బహదూర్ సింగ్, కృష్ణ, శ్రీనివాస్, ఎల్లయ్య, నిజామాబాద్, నల్గొండ, హైదరాబాద్ జిల్లాల బాక్సింగ్ సంఘం కార్యదర్శులు శంషుద్దీన్, రవీందర్ గౌడ్, విజయకుమార్, ఎం.ఎం. బేగ్, బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు విజేందర్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయ ఆవరణలో బోరు

భీంపూర్, ఆగస్టు 10 : పిప్పల్‌కోటి వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శనివారం కేంద్ర జలశక్తి శాఖ చేయూతతో తాగునీటి బోరు వేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు సుభాష్, స్వామి, రమేశ్ పాల్గొన్నారు.

శబరిమాత అఖండ జ్యోతి

తలమడుగు, ఆగస్టు 10: అర్లి(కే) గ్రామంలో శ్రావణ మాసం పురస్కరించుకొని నిర్వహిస్తున్న శబరి మాత అఖండ జ్యోతి కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం కజ్జర్ల గ్రామానికి చెందిన శబరిమాత భక్తులు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో శబరి మాత నిర్వహణ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, మున్సిపల్ మాజీ కమిషనర్ దేవారెడ్డి, శబరిమాత భక్తులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కార్యవర్గం ఎన్నిక

భైంసా, ఆగస్టు 10: ఏబీవీపీ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా మణికంఠ, గజవర్ధన్, విశాల్, మనోజ్ రెడ్డి, శృతిక, సంయుక్త కార్యదర్శులుగా అజయ్, పుండలిక్, సందీప్, నితిన్, సాత్విక, సోషల్ మీడియా కన్వీనర్‌గా దీపక్, శ్రీయత్, దీరజ్, కన్వీనర్‌గా అరవింద్, నీరజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ప్రశాంత్, కృష్ణ, ప్రణయ్‌కృష్ణ, సాయి, రిషికేశ్, చంద్రకాంత్, నగేశ్, శంకర్, మహిళా కన్వీనర్‌గా ధరణిశ్రీ, కోకన్వీనర్‌గా భవానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకున్న వారిలో సాయి, చంద్రకాంత్, ఆకాష్, దినేశ్ ఉన్నారు.

తాగునీటి బోరు ఏర్పాటు

ఖానాపూర్ టౌన్ , ఆగస్టు 10: ఖానాపూర్‌లోని 10వ వార్డులో శనివారం తాగునీటి బోరు వేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కౌన్సిలర్ కుర్మ శ్రీనివాస్, నాయకులు షబ్బీర్ పాషా, కొత్తపల్లి సురేశ్ పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం

ఎదులాపురం, ఆగస్టు 10 : ఆదిలాబాద్ రూరల్ మండలం తహసీల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను తహసీల్దార్ సాయి మహేశ్ పునఃప్రారంభించారు. మావల తహసీల్ కార్యాలయం నుంచి ఆదిలాబాద్ రూరల్ కార్యాలయానికి మార్చబడిందన్నారు. ఈడీఎం రవి బండి, మీసేవ ఆధార్ వీఎల్ఈ విశాఖ, ఆపరేటర్ శేషగిరి పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

కుంటాల, ఆగస్టు 10 : శ్రావణమాసం సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి సూర్యాపూర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

బేల, ఆగస్టు 10: సదల్‌పూర్ అటవీ ప్రాంతంలోని గుడిసెలో పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం మేరకు పేకాట స్థావరంపై శనివారం ఎస్ఐ రాధిక సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న పేకాట రాయులు వెంటనే పేకాట ముక్కలు పడేసి, వారి వెంట తెచ్చుకున్న ద్విచక్రవాహనాలను అక్కడే వదిలేసి పారిపోయారు. ఆరు ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ద్విచక్రవాహనాల నంబర్ ప్లేట్ల ఆధారంగా వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని సూచించారు.

గంజాయి విక్రయదారుడి అరెస్టు

ఎదులాపురం, ఆగస్టు 10 : గంజాయి విక్రయాదారుడు ఉస్మన్‌ఖాన్(60) అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి పంజాబ్‌చౌక్ సమీపంలో తనిఖీ చేస్తున్న క్రమంలో సుందరయ్యనగర్‌కు చెంది ఉస్మాన్ ఖాన్ వద్ద నుంచి 9.20 గ్రాములు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

భర్త వేధిస్తున్నాడని భార్య ఫిర్యాదు

నేరడిగొండ, ఆగస్టు 10 : మండల కేంద్రానికి చెందిన తిత్రే అశోక్, భార్య అనితను మద్యం తాగి తరచూ వేధిస్తున్నాడు. ఇటీవల పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి నచ్చచెప్పారు. అయిన మార్పు రాకుండా తాగుడు మానకుండా వేధిస్తున్నాడు. శనివారం ఉదయం మద్యం తాగడానికి డబ్బులు అడిగితే ఇవ్వనందుకు గరిటతో భార్య తలపై కొట్టాడు. గాయమై రక్తస్రావమైంది. తరచు తనను వేధిస్తున్న భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భార్య అనిత నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

దాడి చేసిన వారిపై...

నేరడిగొండ, ఆగస్టు 10 : తర్నం గ్రామానికి చెందిన కామెరి రాజేశ్వర్, ఆయన భార్యపై భూమేశ్, చిన్నయ్య, సాయన్నలు ఇటుకలతో దాడి చేసినట్లు ఫిర్యాదు చేశారని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అలాగే దుర్గం లలితను అదే గ్రామానికి చెందిన కామెరి రాజేశ్వర్ అతని భార్య దూషిస్తూ తమ ఇంటికి వచ్చారని చిన్నయ్య భార్య లలిత ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇరువురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య

భీంపూర్, ఆగస్టు 10: భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన భీంపూర్ మండలం నిపాని గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్ఐ కలీం వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన రవి, సారజ దంపతులు నిపానికి వలసవచ్చి పారడి కులవృత్తి చేస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. రవి కొన్నేళ్లుగా మద్యానికి బానిసై భార్యను వేధించేవాడు. విసిగి పోయిన సారజ(38) శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబీకులు వెతకగా వడ్గాం శివారులో లక్ష్మణ్ అనే రైతు చేనులో చున్నితో ఉరివేసుకుని విగతజీవిగా కనిపించింది. సారజ అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీంపూర్ పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దిలావర్‌పూర్, ఆగస్టు 10 : న్యూలోలం గ్రామం వద్ద ఆటోను కారు వెనుక నుంచి ఢీ కొట్టిన ఘటనలో ముథోల్ గ్రామానికి చెందిన జాదవ్ వినోద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ రాజేశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ముథోల్ గ్రామానికి చెందిన జాదవ్ వినోద్ ఆటోలో నిర్మల్ వైపు నుంచి కిరాణసామాను తీసుకొని తన స్వగ్రామానికి వెళ్తున్నాడు. న్యూలోలం వద్ద నిర్మల్ వైపు నుంచి భైంసాకు వెళ్తున్న కారు(క్రేటా) అతివేగంగా అజాగ్రత్త నడుపుతున్న షేక్ సలీం ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ఉన్న డ్రైవర్ జాదవ్ వినోద్‌కు తల, చేతులు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని నిర్మల్ దవాఖానకుకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి అదృశ్యం

తూం శ్రీనివాస్(ఫైల్)

కుభీర్, ఆగస్టు 10: పార్డి(బీ) గ్రామానికి చెందిన తూం శ్రీనివాస్(28) వారం రోజుల నుంచి కనిపించడం లేదు. అదే గ్రామానికి చెందిన అతని బావ చిట్యాల విలాస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదృశ్యమైన యువకుడికి తల్లిదండ్రులు లేరు.

బీసీ రిజర్వేషన్ కల్పించాలి

ఉట్నూర్, ఆగస్టు 10 : బీసీలకు రిజర్వేషన్ల పెంపు డిమాండ్‌ను ప్రభుత్వం పూర్తి చేయాలని ఉట్నూర్ మాజీ సర్పంచ్ బొంత ఆశారెడ్డి అన్నారు. శనివారం ఉట్నూర్‌లోని ప్రెస్‌భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలు కోరుతున్న న్యాయమైన డిమాండ్ రిజర్వేషన్ పెంపు పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. అలాగే చట్ట సభలో బీసీలకు అవకాశాలు పెంచాలన్నారు. ప్రభుత్వం వెనుకబడిన వారికే అవకాశం కల్పించాలన్నారు. అలాగే గిరిజనులలో లంబాడా, గోండులకే అవకాశాలు వస్తున్నాయని మిగతా కులాలకు అవకాశాలు రావడం లేదన్నారు. సామాజిక కార్యకర్త జాదవ్ రవీందర్, బీసీ నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తలమడుగు, ఆగస్టు 10 : మండల కేంద్రానికి చెందిన బర్ల ఈరమ్మ, నందిగామ గ్రామానికి చెందిన కనక సురేందర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీ జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కల్యాణం లక్ష్మీరాజేశ్వర్ పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రతాప్, పోశెట్టి, రాము, వసంత్, గణేశ్ ఉన్నారు.

చర్మకారుల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

జైనథ్, ఆగస్టు 10: హైదరాబాద్‌లోని చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు బుగ్గ మైసయ్య తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా బిక్కి గంగన్న(కరంజి), ఉపాధ్యక్షుడిగా మల్యాల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా దర్శనాల నగేశ్, సహాయ కార్యదర్శిగా పుంద్ర నర్సింగ్, కోశాధికారిగా ఆశన్న, గౌరవ సభ్యులుగా బిక్కి పోచ్చన్న, బండారి అశోక్, మైలారం దేవీదాస్, బెక్కం సత్యవతి, సరోజన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికల లత పాల్గొన్నారు.